# మన చౌరాస్తా


తెలుగు దినపత్రిక

epaper.manachourasta.com

సంపుటి : 01 | సంచిక : 18 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | ఆదివారం, 14 డిసెంబర్ 2025 | పేజీలు : 04




మల్లన్న కల్యాణానికి వేళాయే... 2




## సజావుగా రెండో విడత

# ఎన్నికలు

- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** రెండో విడత ఎన్నికలు సజావుగా పూర్తి చేసేందుకు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. జనగామ, బచ్చన్నపేట, నర్మెట, తరిగొప్పుల మండలాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో జరుగుతున్న మెటీరియల్ పంపిణీ ని సరిగ్గా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. శనివారం ఆయా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్ సందర్శించి మెటీరియల్ పంపిణి ప్రక్రియ ను పరిశీలించారు.



## కేసులు దాచి

# పోటీకి..

- అఫిడవిట్‌లో కేసుల వివరాలను దాచిన అభ్యర్థులు
- నామినేషన్ల ఫారంలో పూర్తి సమాచారం ఇవ్వని వైనం

**జనగామ, మన చౌరాస్తా :** పంచాయతీ ఎన్నికలతో పల్లెల్లో పండగ వాతావరణం నెలకొంది. ఇప్పటికే మొదటి విడత పోలింగ్ పూర్తి అయ్యి ఫలితాలు కూడా వెలువడ్డాయి. గ్రామాల్లో సర్పంచులుగా, వార్డు సభ్యులుగా పోటీలో నిలబడ్డ వారిలో చాలా మంది అభ్యర్థుల పై కేసులు ఉన్నప్పటికీ నామినేషన్ల ఫారంలో ఎలాంటి సమాచారం ఇవ్వకుండా దాచిపెట్టి పోటికి దిగినట్టు తెలుస్తోంది. దీంతో తాము సర్పంచ్ గా పోటీలో గెలిచినప్పటికీ ప్రత్యర్థులు ఎక్కడ ఫిర్యాదు చేస్తారేమో అని భయపడుతున్నారు. ఇక రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ల ఘట్టం పూర్తయి అభ్యర్థులు ప్రచారం కూడా ముగిసింది. ఇందులో పలువురికి కేసుల గుబులు పట్టుకుంది. అభ్యర్థులు వారిపై పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నా.. వాటిని నామినేషన్ ఫారంలో పేర్కొనలేదని తెలిసింది. అయితే ఎన్నికల నియమావళి తెలియక కొందరు వీటిని పట్టించు కోలేదని ఓ వాదన కూడా ఉంది. కానీ ప్రత్యర్థులు మాత్రం కావాలనే వారు కేసులు వివరాలు చెప్పలేదనే ఆరోపణలు చేస్తున్నారు. ఈ విషయంపై పలు గ్రామాల్లో ప్రత్యర్థులు ఇప్పటికే స్థానిక రిటర్నింగ్ ఆఫీసర్‌కు, జిల్లా ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసినట్టు సమాచారం. కేసులున్న వారు ఎన్నికల్లో గెలిస్తే వారి ప్రత్యర్థులు కోర్టును ఆశ్రయిస్తామని చెబుతున్నారు. దీంతో గ్రామాల్లో సైతం గెలిచిన అభ్యర్థులు తమ ప్రత్యర్థులను చూసి భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలోనూ ఇలాంటి సంఘటనలు గెలిచిన సర్పంచ్‌లను వెంటాడాయి. మొత్తానికి కేసుల వివరాలను దాచిపెట్టి పోటీకి దిగి గెలిచిన అనంతరం చిక్కుల్లో పడక తప్పదనే తెలుస్తోంది.








# కళ్యాణ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**కొమురవెల్లి మన చౌరస్తా :** కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణం ఈ నెల 14 వ తేదీన ఉదయం 10:45 గంటలకు జరుగుతున్నందున స్వామి వారి కళ్యాణం ముందస్తు ఏర్పాట్లను శనివారం జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మల్లికార్జున స్వామి వారి కళ్యాణం జరిగే తోటబావి ప్రాంతంలో కళ్యాణ మండపం డెకరేషన్, వీఐపి సిట్టింగ్, సామాన్య భక్తులకు కుర్చీలు, మీడియా గ్యాలరీ ఏర్పాట్లు చుట్టూ బారి కేడ్లు ఏర్పాట్లను పరిశీలిస్తూ అన్ని అరేంజ్మెంట్ లు కళ్యాణం వైభవంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు ఈ రోజు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. కళ్యాణ మండప ప్రాంతంలో భక్తులకు తాగునీటి వసతి కల్పించాలని, నిరంతర విద్యుత్ సరఫరా, మైక్ సిస్టమ్ అన్ని ఒకసారి చెక్ చేసుకోవాలి. స్వామి వారి కళ్యాణం కావున ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున తోపులాటలు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కళ్యాణ మండపం చుట్టూ, ఆలయ పరిసర ప్రాంతాలు, భక్తులు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికులు ఎల్లపుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. అలాగే తాగునీటివసతి మిషన్ భగీరథ, బయట మరుగుదొడ్ల పరిశుభ్రంగా పాటించాలని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులు, ఆలయ కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు అందరూ సమన్వయంతో ఆలయ పరిసర ప్రాంతాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేవిధంగా చూసుకోవాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు.అనంతరం 50 పడకల అతిథి గృహా సముదాయ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అతిథి గృహ పనులు ఆశించిన స్థాయిలో వేగంగా చేయట్లేదని అసహనం వ్యక్తం చేశారు. ఎలక్ట్రిసిటీ కనెక్షన్, మిషన్ భగీరథ పైప్ లైన్ తో వాటర్ సప్లై, పెయింటింగ్, డోర్స్, విండోస్ అవర్చడం వివిధ పనులు మొత్తం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అందరి అధికారుల సమన్వయంతో అతిథి గృహ సముదాయం పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఇట్టి కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు, ఆలయ కార్యనిర్వహణాధికారి , ఉత్సవ కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాంసాగర్ సర్పంచ్ గా రాధికను గెలిపించండి



- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం కృషి చేస్తూ రాంసాగర్ గ్రామ అభివృద్ధి కోసం గ్రామ ప్రజలకు ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉండే సిపిఎం బలపరిచిన రాంసాగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి శెట్టిపల్లి రాధిక సత్తిరెడ్డి కత్తెర గుర్తు పై గ్రామ ఓటర్లు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు కోరారు. శనివారం రోజున రాంసాగర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం,కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చుక్క రాములు మాట్లాడుతూ గ్రామంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం, అభివృద్ధి కోసం కృషి చేస్తామని అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ రూపొందించి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆశయంతో ఉన్న శెట్టిపల్లి రాధికను గెలిపిస్తే గ్రామం సర్వతోముఖాభివృద్ధి అవుతుందని డబ్బు మద్యం రకరకాల ప్రలోభాలకు గురిచేసి ఓటర్లను ప్రభావితం చేసి గెలవాలని చూసేవారికి అవకాశం కల్పిస్తే గ్రామాన్ని దోచుకుంటారని అలాంటి అభ్యర్థులను ఓటర్ మహాశయులు ఓటు ద్వారా బుద్ధి చెప్పి న్యాయంగా ప్రజల కోసం సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడం ద్వారా మంచికి పట్టం కట్టాలని రాంసాగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా సిపిఎం పార్టీ బలపరిచిన శెట్టిపల్లి రాధిక సత్తిరెడ్డి గారి కత్తెర గుర్తుపైన అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచారంలో సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, రాళ్లబండి శశిధర్, మండల కార్యదర్శి తాడూరి రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, అత్తిని శారద, మండల నాయకులు తేలు ఇస్తారి తాడూరి మల్లేశం, నీల బిక్షపతి,గ్రామ నాయకులు తాడూరి మహేందర్ తాడూరి నరేష్ తాడూరి ప్రశాంత్ తాడూరి భారత్ కుమార్ చింతల ఇంద్రుడు తాడూరి మహేష్ ఎం డి నన్నే సాహెబ్ తాడూరి సురేష్ పాల్గొన్నారుజనవరి



## మాణిక్యాపూర్ సర్పంచ్‌కు

# అభినందన

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** మండలం మాణిక్యాపూర్ గ్రామ సర్పంచ్‌గా ఇటీవల ఎన్నికైన ముద్దసాని మమత సదానందాన్ని హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా మాణిక్యాపూర్ గ్రామ సర్పంచ్ ముద్దసాని మమత సదానందం, గాంధీనగర్ గ్రామ సర్పంచ్ కేతిరి లక్ష్మా రెడ్డి, మాణిక్యాపూర్ గ్రామ వార్డు సభ్యుడు రామారపు వెంకట్రాజం మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డిని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు.మొదటగా మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి నూతనంగా ఎన్నికైన మాణిక్యాపూర్ సర్పంచ్ మమత సదానందాన్ని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం మమత సదానందం మాజీ శాసనసభ్యుడు ప్రవీణ్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, ప్రజా సేవ అంశాలపై చర్చ జరిగింది.

# సొసైటీ సేవలు మరువలేనివి

**భీమదేవరపల్లి, మన చౌరస్తా:** ములుకనూరు సహకార సంఘాన్ని ఆల్ ఇండియా సహకార భారతి జాతీయ కార్యవర్గ సభ్యుడు, కాంప్కో సహకార సంఘం అధ్యక్షుడు ఎస్.ఆర్. సతీష్ చంద్ర సందర్శించారు. ఈ సందర్భంగా ములుకనూరు సహకార సంఘం అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి సంఘం ద్వారా సభ్యులకు అందిస్తున్న సేవలు, అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను డాక్యుమెంటరీ మరియు ప్రదర్శన రూపంలో వారికి వివరించారు. సహకార రంగంలో ములుకనూరు సహకార సంఘం సాధిస్తున్న ప్రగతిని ప్రతినిధులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో సంఘ జనరల్ మేనేజర్ ఎం. రాం రెడ్డి,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సంఘటన్ ప్రముఖ్ పొన్నాల యాదగిరి, సహకార భారతి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు అకారపు ఉమేందర్, సహకార భారతి హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆముదాల భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు నల్లపు కోటేశ్వర్, జిల్లా కార్యదర్శి లెక్కల ఇంద్రసేనారెడ్డి కూడా పాల్గొన్నారు.



# నాడు విద్యార్థిగా.. నేడు ఎస్సైగా..




**మన చౌరాస్తా, బోథ్ :** మండలంలో శనివారం నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ నేపథ్యంలో ఓ ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. మండల ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్న శ్రీ సాయి తన మధుర జ్ఞాపకాలను గుర్తు చేశారు. తాను చదువుకున్న సమయంలో ఇలాగే నవోదయ ప్రవేశ పరీక్షలు వ్రాసాననీ, తనకూ నవోదయ లో సీటు వచ్చిందనీ నవోదయ ఫార్మట్ లోనే విద్యాభ్యాసం కొనసగిందనీ ఈ సీట్లు సిధిస్తే ఎలా ఉంటుందో పలువురితో తన చదువుకున్న రోజులు గుర్తు చేసుకున్నారు.



# ప్రజాసేవ చేసే వారినే సర్పంచ్ గా ఎన్నుకోండి

**చేర్యాల, మన చౌరాస్తా :** రాజకీయాలు చేసే వారిని కాదు, ప్రజాసేవ చేసే వారిని (సర్పంచ్) నాయకులుగా ఎన్నుకుంటే గ్రామ భవిష్యత్తు బాగుంటుందని చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ అన్నారు. శనివారం రోజు చేర్యాల మండలం వీరన్న పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కొండపాక కనక లక్ష్మీ బిక్షపతి కి మద్దతుగా గ్రామంలో ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ.. కొండపాక బిక్షపతి గత ఐదు సంవత్సరాలుగా సర్పంచ్ గా గ్రామానికి ఎన్నో సేవలు చేశారని, కష్టమొచ్చిన ప్రతి నిషికి అండగా ఉండి, ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావించి ఎన్నో సేవలు చేశారని, ఇతర సర్పంచ్ లు ఆస్తులు సంపాదించుకుంటే మాజీ సర్పంచ్ కొండపాక బిక్షపతి ప్రజల మనసులను గెలుచుకున్నారని దానికి ఉదాహరణ తనకు కనీసం ఉండడానికి ఇల్లు లేని పరిస్థితి ఉన్న ప్రజల యొక్క మద్దతుతో మరోసారి తన భార్యను సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టి ప్రజల ముందుకు వస్తున్నారని, గ్రామానికి సీసీ రోడ్లు, నీటి వసతులు, ఎన్నో సంవత్సరాలుగా ఎవరూ పట్టించుకోని బొడ్రాయి, దుర్గమ్మ గుడులను నిర్మించి పండుగ చేసిన ఘనత కొండపాక బిక్షపతి కి చెందుతుందని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్న కనకలక్ష్మి బిక్షపతిని గెలిపించి గ్రామాన్ని మరింత అభివృద్ధి చెందేలా ప్రజలందరూ ఆశీర్వదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సిపిఐ నాయకులు, కొండపాక కనక లక్ష్మీ బిక్షపతి మద్దతుదారులు పాల్గొన్నారు.



# మల్లన్న కళ్యాణానికి ఆహ్వానం

**కొమురవెల్లి మన చౌరాస్తా** : కొమురవెల్లి మల్లన్న నూతన ఉత్సవ కమిటీ ఈరోజు హైదరాబాదు లో చైర్మన్ గంగం నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ ని మరియు బీసీ సంక్షేమ శాఖ మరియు ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ మెదక్ జిల్లా స్థానిక మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ ని మరియు జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ కొమ్మూరి ప్రతాపరెడ్డి ని కలిసి రేపు ఆదివారం రోజున ఉదయం అత్యంత వైభవంగా జరగబోయే శ్రీ మల్లికార్జున స్వామివారి కళ్యాణానికి రావలసిందిగా ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారికి స్వామివారి ప్రసాదాలు మరియు కండువాలు అందజేయడం జరిగింది . కార్యక్రమంలో కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి సభ్యులు చిగిరి కొమురయ్య సార్ల లింగం బొచ్చు ఎల్లయ్య వె లుగుల మల్లేశం గొరిగె రవి పయ్యావుల ప్రవీణ్ యాదవ్ మెరుగు నరేష్ గౌడ్ పల్లె మహేష్ యాదవ్ నంగునూరు సత్యనారాయణ లు పాల్గొన్నారు





# ఇచ్చిన హామీలను నెరవేరుస్తాను

**బొల్లోనిపల్లి గ్రామ సర్పంచ్ బొల్లి మానస ప్రశాంత్**



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా** : ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని బొల్లోనపల్లి గ్రామ సర్పంచ్ బొల్లి మానస ప్రశాంత్ అన్నారు. మొదటి దఫా జరిగిన పంచాయితీ సార్వత్రిక ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థి పై ఆర్ ఓట్ల తేడాతో మానస గెలుపొందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనను గెలిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం, మురుగు కాలువల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు, మినీ ట్యాంకుల నిర్మాణం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా గ్రామస్తులు రాంనగర్ ప్రధాన రహదారి వైపు వెళ్లే మార్గంలో లో లెవెల్ కాజ్వే వలన తీవ్ర ఇబ్బందులు ప్రతిసారి ఎదుర్కొంటున్నారని దానికై శాశ్వత పరిష్కారం దిశగా వంతెన నిర్మించేందుకు నిధులు మంజూరైన అమలు ఆలస్యం అయిందని తక్షణమే అమలయ్యేలా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్,మంత్రి పొన్నం ప్రభాకర్ ను ద్వారా పనులు జరిగేలా చూస్తానని ఆమె తెలిపారు. గట్ల నర్సింగాపూర్ వైపు వెళ్లే రహదారిని సైతం నిర్మాణం జరిగేలా తను సాయి శక్తుల కృషి చేస్తానన్నారు. మండలంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామస్తులు, అదేవిధంగా ఉపసర్పంచ్, పంచాయతీ పాలకవర్గం, గ్రామ పెద్దల సహకారంతో రాబోయే రోజుల్లో తమ పరిపాలన కొనసాగుతుందని ఆమె అన్నారు.




# పోలింగ్ కేంద్రం పరిసరాల్లో నిషేధాజ్ఞలు అమలు


**హన్మకొండ, మన చౌరాస్తా** :గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల నిర్వహణలో భాగంగా ఈ నెల 14న వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల పరిధిలో జరిగే రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్బంగా పోలింగ్ జరిగే ప్రాంతాల్లో శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో బి.ఎన్.ఎస్. ఎస్ సి. ఆర్. పిసి 163 ప్రకారం( 144 సెక్షన్) ప్రజలు ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుంపులు గా చేరడం నిషేధించడం జరిగింది. ఈ నిషేధం రేపు అనగా 13తారీఖు ఉదయం 6 గంటల నుండి 14తారీకు రాత్రి 8 గంటల వరకు అమలులో వుంటుందని. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు.

# ప్రశాంతంగా నవోదయ పరీక్షలు

**బోథ్, మన చౌరాస్తా :** మండలకేంద్రంలో నిసాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పరీక్షా కేంద్రంలో జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష-2025 శనివారం విజయవంతంగా నిర్వహించబడ్డాయి. . ఈ పరీక్షకు మొత్తం 321 మంది విద్యార్థులకు కేటాయింపు చేయగా, అందులో 269 మంది విద్యార్థులు హాజరయినట్లు అధికారులు.ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పరీక్ష ప్రశాంతంగా, సక్రమంగా నిర్వహించబడింది. పరీక్ష నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేపట్టబడినాయి.ఈ పరీక్షను నిర్వహించే క్రమంలో కగజ్ నగర నవోదయ పాఠశాల నుండి రూట్ ఆఫీసర్ శ్రీనివాస్ రామావత్ , సెంటర్ సిఎస్, సిహెచ్. మాధవి మరియు కళాశాల ప్రిన్సిపాల్ జి సంగీత వీరి ఆధ్వర్యంలో సక్రమంగా నిర్వహించారు.




# మాజీ ఎమ్మెల్యేను కలుసుకున్న వంగర పంచాయతీ పాలకవర్గం



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** మొదటి దశ పంచాయతీ సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొందిన వంగర నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం సర్పంచ్ గజ్జేల సృజన రమేష్ నేతృత్వంలో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డిని మర్యాదగాపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి సర్పంచ్ తో పాటు పాలకవర్గాని ఘనంగా సన్మానించారు. అనంతరం పివి కుటుంబ సభ్యులు పీవీ మదన్మోహన్ నూతన పాలకవర్గాన్ని ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం గ్రామ సర్పంచ్ సృజన మాట్లాడుతూ దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్వగ్రామం వంగరకు సర్పంచ్ గా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వంగర గ్రామ అభివృద్ధికి ఇచ్చిన నిధులను సత్వరం మంజూరయ్యేలా అసంపూర్తిగా మిగిలి ఉన్న పనులను సకాలంలో పూర్తిచేసేలా మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో పనులు పూర్తి చేస్తానాని ఆమె తెలిపారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా వంగర గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు తాను కృషి చేస్తానని ఆమె అన్నారు.



మన చౌరాస్తా
తెలుగు దినపత్రిక
ఆదివారం, 14 డిసెంబర్ 2025
Mana Chourasta





# ఆరు దేశాలలో 'ధురంధర్'పై నిషేధం

రణ్ వీర్ సింగ్ హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా ధురంధర్. యురి ఫేమ్ ఆదిత్య ధార్ తెరకెక్కించిన ఈ సినిమాలో సారా అర్జున్ కథానాయికగా నటించింది. అలాగే అక్షయ్ ఖన్నా, సంజయ్ దత్, అర్జున్ రాంపాల్, మాధవన్ తదితర స్టారాది స్టార్స్ నటించారు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించింది. ఈ చిత్రంలోని పాటలు, సన్నివేశాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. 'ధురంధర్' చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఇప్పటికే రూ. 300 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లు రాబడుతున్న ఈ మూవీ గురించి ఒక షాకింగ్ న్యూస్ బయటకు వచ్చింది. ఈ సూపర్ హిట్ సినిమాపై నిషేధం విధించారు. ఒకటి కాదు, రెండు కాదు, ఆరు దేశాలు ఈ సినిమాను నిషేధించాయి. బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలు ఈ నిషేధాన్ని విధించాయి. స్పై థ్రిల్లర్ గా తెరకెక్కిన ధురంధర్ మూవీలో పాకిస్తాన్ కు వ్యతిరేకంగా సన్నివేశాలు ఉండడంతో ఇస్లామిక్ దేశాలు ఈ సంచలన నిర?యాన్ని తీసుకున్నాయి. గతంలో, 'స్కై ఫోర్స్', 'ఫైటర్', 'ఆర్టికల్ 370', 'టైగర్ 3' సినిమాలను కూడ ఈ దేశాలలో నిషేధించారు. అయితే ధురంధర్ చిత్ర బ ృందం తమకు ఆసమస్య రాకుండా శాయశక్తులా ప్రయత్నించింది. కానీ అది సాధ్యం కాలేదు. సెన్సార్ బోర్డు ఈ సినిమా రిలీజ్ కు అంగీకరించలేదు. ఈ సినిమా డిసెంబర్ 5న విడుదలైంది. అప్పటి నుండి, ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 300 కోట్లు, భారతదేశంలో రూ. 200 కోట్లు వసూలు చేసింది. ఈ వారాంతంలో ఈ సినిమా మరిన్ని వసూళ్లు రాబట్టే అవకాశం ఉంది. కాగా చాలా సంవత్సరాల తర్వాత ఈ సినిమాతో రణ్‌వీర్ సింగ్ హిట్ కొట్టాడు. ఈ సినిమా అతని కెరీర్‌కు మంచి మైలేజ్ ఇచ్చింది. వివాదాలు ఉన్నప్పటికీ, సినిమాకు భారీ కలెక్షన్లు సాధిస్తున్నాయి. అయితే ఇప్పుడు నిషేధం కూడా సినిమా కలెక్షన్లపై పెద్దగా ప్రభావం చూపదని తెలుస్తోంది.

Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**